ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 11.02.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఫ్రాన్స్ లో జరిగే ఏఐ శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు.
2. మాదక ద్రవ్యాల పై జీరో టోలరెన్స్ పాలసీలో భాగంగా గతేడాది 25 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు యునాని దినోత్సవం సందర్భంగా రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.
4. ఇండియా ఎనర్జీ వీక్ 2025 ఈ రోజు నుండి న్యూఢిల్లీలో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తారు.

------------------------------------

**REV.NEW NT PM-FRANCE VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న రాత్రి ఫ్రాన్స్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఫ్రాన్స్ సాయిగా దళాల మంత్రి Sebastian lecornu ప్యారిస్ లోని ప్రవాస భారతీయులు నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలికారు. కృత్రిమ మేధ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనే నేతలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుల్ మాక్రోన్ ఏర్పాటు చేసిన విందులో ప్రధానమంత్రి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు JD vance తో ప్రధానమంత్రి సంభాషించారు. తన స్నేహితుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రోన్ ను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సామాజిక మాధ్యమ పోస్టులో మోడీ పేర్కొన్నారు. ఈ రోజు ఫ్రాన్స్ లో జరిగే కృత్రిమ మేధా ఏఐ కార్యాచరణ శిఖరాగ్ర సదస్సుకు ప్రధానమంత్రి సహ్ అధ్యక్షత వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధా ప్రమాణాలను రూపొందించడం, బాధ్యతయుతమైన ఏఐ అభివృద్ధిని ప్రోత్సహించడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక భాగస్వామ్యాలను బలోపేత చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షుడు మ్యాక్రాన్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలపై కూడా ఇరువురు నాయకులు సంతకాలు చేసే అవకాశం ఉంది. అనంతరం చారిత్రాత్మక ఫ్రెంచ్ నగరమైన మార్సెలీలో కొత్త భారత కాన్సులేట్ జనరల్ కార్యాలాయాన్ని కూడా మోదీ ప్రారంభిస్తారు. భారత్ మధ్య ప్రాచ్యం యూరప్ ఆర్థిక కారిడార్ కు ఈ కార్యాలయం ప్రధాన మైలురాయిగా నిలవనుంది. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య అంతర్జాతీయ సహకారానికి ప్రధాన గుర్తుగా ఉన్న అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్ పర్ మెంటల్ రియాక్టర్ ఐటీఈఆర్ ప్రాజెక్టును కూడా మోదీ సందర్శిస్తారు. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికులకు మోదీ నివాళులర్పిస్తారు.

**NSD**

------------------------------------

**MORN. DRUG SEIZURE**

మాదక ద్రవ్యాల పై జీరో టోలరెన్స్ పాలసీలో భాగంగా గతేడాది 25వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2023లో 16 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు దీంతో పోలిస్తే గతేడాది 55 శాతం పెరుగుదలను సూచిస్తుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. Sychotrophic పదార్థాలుగా ఉపయోగించే సింథటిక్ డ్రగ్స్, కొకైన్, ఫార్మసిటికల్ డ్రగ్స్ తో సహా ఇతర హానికరమైన పదార్థాలను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్న అంశాన్ని మంత్రిత్వ శాఖ ప్రముఖంగా ప్రస్తావించింది. కాగా 2023లో 292 కిలో గ్రాముల కొకైన్ ను స్వాధీనం చేసుకోగా, 2024లో 1426 కిలో గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

**NSD**

-------------------------------------

**MORN. PREZ - UNANI DAY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు యునాని దినోత్సవం సందర్భంగా రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. ఈ సదస్సులో కేంద్ర శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా పాల్గొంటారు. ప్రముఖ యునాని వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు హకీమ్ అజ్మల్ ఖాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీని యునానీ దినోత్సవంగా జరుపుకుంటారు. "యునాని వైద్యంలో సమగ్ర ఆరోగ్య పరిష్కారాలు- యునాని మందుల్లో నూతన ఆవిష్కరణలు' - ఒక మార్గం" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును -యునాని వైద్య కేంద్ర పరిశోధనా మండలి,

ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రధాన పరిశోధన సంస్థ నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి క్షేమం, ఆరోగ్య సంరక్షణను పెంపొందించడంలో యూనాని మందుల ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ సదస్సు దోహదపడుతుంది.

**NSD**

-------------------------------------

**REV EVE PARIKSHA PE CHARCHA**

సీజనల్‌గా వచ్చే పండ్లను తినాలని, జంక్, ఆయిల్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిల్లలకు సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమం 8వ ఎడిషన్‌లో మోదీ విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం ఆరోగ్యం గురించి మోదీ ప్రస్తావించారు. గతేడాది 2023 ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిందని, భారత  ప్రతిపాదనపై తృణధాన్యాల లాభాలపై ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసిందని పేర్కొన్నారు. దేశంలో తృణధాన్యాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని మోదీ  చెప్పారు. మాస్టరింగ్ ప్రెజర్ అనే అంశంపై మోదీ మాట్లాడుతూ...10 లేదా 12వ తరగతి వంటి పాఠశాల పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించకపోవడం ఒక వ్యక్తి జీవితాన్ని నాశనం చేస్తుందనే ఆలోచనను సమాజం  నమ్మడం దురదృష్టకరమని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.  ఒత్తిడిని అధిగమించేందుకు తమ చదువులపై మాత్రమే  దృష్టి కేంద్రీకరించాలని పిల్లలను మోదీ సూచించారు.

**NSD**

-------------------------------------

**MORN. INDIA ENERGY WEEK**

ఇండియా ఎనర్జీ వీక్ 2025 న్యూఢిల్లీలో ఈరోజు నుండి ప్రారంభం కానుంది. నిన్న న్యూ ఢిల్లీలో పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మీడియాతో మాట్లాడుతూ...నాలుగు రోజుల పాటు జరిగే ఈ భారీ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మంత్రులు, పరిశ్రమల సీఈవోలు పాల్గొంటారని, ప్రపంచవ్యాప్తంగా ఇది రెండవ అతిపెద్ద ఎనర్జీ కార్యక్రమంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (PMUY)తో దేశం సాధించిన విజయాన్ని ఈ కార్యక్రమం ప్రదర్శిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా కెనడా, జర్మనీ, జపాన్, యుఎస్ యుకె సహా పది దేశాలు తమ పెవిలియన్‌ను ఏర్పాటు చేయనున్నాయని హర్దిప్ సింగ్ పూరి పేర్కొన్నారు.

**NSD**

---

**MANDAVIYA-MOU**

నేషనల్ కెరీర్ సర్వీస్ (NCS) పోర్టల్‌లో నమోదు చేసుకున్న ఉద్యోగార్థులకు అంతర్జాతీయ , ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రముఖ జాబ్ పోర్టల్‌తో కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందం (MOU)పై సంతకం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక ,ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ, ఎంఓయూ ద్వారా ప్రతి సంవత్సరం 1.25 లక్షల అంతర్జాతీయ ఖాళీలు, 10 లక్షలకు పైగా దేశీయ ఖాళీలను NCS పోర్టల్ లో తీసుకురావాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. 40 లక్షల మంది యజమానులు కూడా ఈ పోర్టల్ లో నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. పోర్టల్ ప్రారంభమైనప్పటి నుండి

ఇప్పటివరకు 4.40 కోట్లకు పైగా ఉద్యోగ ఖాళీల సమాచారాన్ని పొందుపరిచేందుకు ఈ పోర్టల్ తోడ్పడిందని ఆయన తెలిపారు. యువత ఈ ప్లాట్‌ఫారమ్‌లో పెద్ద సంఖ్యలో నమోదు చేసుకోవాలని అందుబాటులో ఉన్న అనేక ఉద్యోగ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మాండవ్య సూచించారు.

**NSD**

---

**INDIA UK**

భారత్. యూకే దేశాల మధ్య నాల్గవ ఇంధన ప్రణాళిక సమావేశం నిన్న న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్, యూకే ఇంధన భద్రతా కార్యదర్శి ఈడీ మిల్లిబ్యాండ్ సహ్ అధ్యక్షత వహించారు. ఇరు దేశాల మధ్య విద్యుత్, పునరుత్పాదక ఇంధనంతో సహ్ ఇతర రంగాల్లో సాధించిన పురోగతిపై ఇరువురు సమీక్షించారు. ఇంధన భద్రతా, సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతపై ఇద్దరు నాయకులు ఉద్ఘాటించారు. విద్యుత్ పంపిణీ, ఇంధన రంగంలో సంస్కరణలు, పారిశ్రామిక ఇంధన సామర్థ్యం, డీ కార్బనైజేషన్ లవంటచి రంగాల్లో సహకారాన్ని పెంపొందిచాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత్, యూకే దేశాల మధ్య స్మార్ట్ పవర్, పునరుత్పాదక ఇంధన రంగాన్ని వేగవంతం చేసే లక్ష్యంతో రూపొందించిన ASPIRE కార్యక్రమం రెండవ దశను ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, పారిశ్రామిక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

**NSD**

------------------------------------

**REV ABDULLAH-SHAH MEET**

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నిన్న న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి మంత్రి అమిత్ షా తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదా, భద్రతా పరిస్థితి, బడ్జెట్ సమావేశాలపై ఇరువురు చర్చలు జరిపారు.

**NSD**

------------------------------------

**DELHI-OPEN TENNIS**

ఢిల్లీ ఓపెన్ 2025 టెన్నిస్ టోర్నమెంట్‌లో అగ్రస్థానంలో ప్రపంచ ర్యాంకింగ్‌లో 394వ స్థానంలో ఉన్న ముకుంద్ శశికుమార్ ఈరోజు ఫ్రాన్స్ కు చెందిన సస్చా గుయ్‌మార్డ్ వేయెన్‌బర్గ్‌తో తలపడనున్నాడు. కాగా నిన్న జరిగిన తొలి రౌండ్‌లో దేశానికి చెందిన కరణ్ సింగ్ ను కజకిస్థాన్‌కు చెందిన ఎనిమిదో సీడ్ టిమోఫీ స్కటోవ్ ను 6-4, 6-0 తేడాతో ఓడించారు.. ప్రపంచ 400 ర్యాంకింగ్ క్రీడాకారుడు రామ్‌కుమార్ రామనాథన్ రేపు ప్రారంభ రౌండ్‌లో చెకియాకు చెందిన 223వ ర్యాంకర్ డాలిబోర్ స్వర్సినాతో తలపడనున్నాడు.

**NSD**

------------------------------------

**BAIG::HC NP-II**
**10.02.2025**
**REV.NEW NT PM-FRANCE VISIT**

**Prime Minister Narendra Modi received a warm welcome upon his arrival in France. Upon landing, he was greeted at the airport by France’s Minister of the Armed Forces, Sébastien**

**Lecornu, while the Indian community in Paris gathered to offer their heartfelt greetings.**

The Prime Minister then attended a dinner hosted by French President Emmanuel Macron for the leaders participating in the AI Summit. **During the dinner, Prime Minister Modi also interacted with US Vice President JD Vance, and he and President Macron shared a warm hug and a candid moment.** Mr. Modi later stated on social media that he was delighted to meet his friend, President Macron.

The Prime Minister is set to take part in the AI Action Summit, where India is the co-chair with the objective of establishing global AI standards and promoting responsible AI development. He will also engage in key bilateral discussions, including talks with President Macron, aimed at further strengthening India-France relations. Important bilateral deals are also expected to be signed between India and France.

**The tour also includes a visit to the historic French city of Marseille, where Prime Minister Modi will inaugurate the first Indian Consulate in France. This inauguration is particularly important for the Indian community in southern France and is expected to play a key role in the India-Middle East-Europe Economic Corridor.**

In addition, the Prime Minister is scheduled to visit the International Thermonuclear Experimental Reactor,ITER project, a major international collaboration that includes both India and France. Prime Minister Modi will also pay tribute to the Indian soldiers who sacrificed their lives during World Wars I and II at the Mazargues War Cemetery.

Following these significant engagements in France, the Prime Minister will proceed on a two-day visit to the United States at the invitation of President Donald Trump, departing from Marseille on Wednesday.

**<><>**

**<><>RAJADURAI, PARIS, MAIL, 0204 HRS**

**VISHNU MP-I 11.02.2025**

**MORN. PREZ - UNANI DAY**

President Droupadi Murmu will inaugurate the two-day International Conference on Unani Day today in New Delhi. Minister of Science and Technology Dr. Jitendra Singh will also be present on the occasion.

The 11th of February is celebrated annually as Unani Day to honor the birth anniversary of the renowned Unani physician, educator, and

freedom fighter, Hakim Ajmal Khan. The Central Council for Research in Unani Medicine, a premier research council under the Ministry of Ayush is hosting the two day International Conference on "Innovations in Unani Medicine for Integrative Health Solutions - A Way Forward". This conference will serve as a platform for dialogue, collaboration, and knowledge exchange, aiming to underscore the pivotal role of Unani Medicine in promoting global health and well-being.

**<><><> CB/Suparna/0500 HRS**

**VISHNU MP-I 11.02.2025**

**MORN. DRUG SEIZURE**

The Union Home Ministry has announced the seizure of drugs worth over 25 thousand crore rupees in 2024, marking a 55 percent increase from the 16 thousand crore rupees worth of drugs seized in 2023, as part of its Zero Tolerance policy against drugs. In a statement, the Ministry also highlighted the rise in seizures of more harmful and addictive substances, including synthetic drugs, cocaine, and pharmaceutical drugs used as psychotropic substances.

Notably, the quantity of cocaine seized saw a significant increase, rising from 292 kilograms in 2023 to 1,426 kilograms in 2024. Similarly, the seizure of Hashish grew from 34 quintals in 2023 to 61 quintals in 2024.

**<><>CB/BHANU/RAHISUDDIEN/0441 HRS**

**VISHNU MP-I 11.02.2025**

**MORN. INDIA ENERGY WEEK**

India Energy Week 2025 is set to start from today in New Delhi. Briefing media in New Delhi yesterday, Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri said Prime Minister Narendra Modi will virtually inaugurate the four-day mega event. He said that the four-day event will be the second-largest energy event globally in terms of ministerial and CEO participation, exhibition space, and the number of sessions. The Minister said that the event will showcase the country's success with the Pradhan Mantri Ujjwala Yojana (PMUY) as a model for global adoption. Mr. Puri further said that ten countries including Canada, Germany, Japan, US and the UK will set up their pavilion during the event.

**BYTE - HARDEEP SINGH PURI [ON GNR MAIL]**

**<><><> CB/AKSHIT/0456 HRS**

**BAIG: KAMAL** **NP-1**
**10.02.2025**

**INDIA UK**

The fourth India-UK Energy Dialogue, co-chaired by Power Minister Manohar Lal and the UK's Secretary for Energy Security and Net Zero, Ed Miliband, was held today in New Delhi. The dialogue focused on reviewing the progress made in the energy sectors of both nations, including power and renewable energy. The Ministers underscored the importance of ensuring that the energy transition and economic growth proceed together while maintaining affordable and clean energy access for all.

The Ministers emphasized the importance of ensuring energy security and sustainable development. They highlighted the need to expand cooperation in areas such as power distribution, sector reforms, industrial energy efficiency and decarbonization, and electric mobility, while exploring new opportunities in emerging fields.

The Ministers were pleased to announce the launch of Phase-2 of the India-UK bilateral Accelerating Smart Power and Renewable Energy in India,ASPIRE programme. This phase will aim to provide technical support to ensure round-the-clock power supply, expand renewable energy initiatives, and accelerate industrial energy efficiency and decarbonization.

**<><>Suparna/2140 hrs**

**SANJIO** **EP-I**
**10.02.2025**

**REV ABDULLAH-SHAH MEET**

Chief Minister of Jammu and Kashmir Omar Abdullah today called on Union Home Minister and Minister of Cooperation Amit Shah in New Delhi. During the meeting, both sides discussed the issues of Jammu and Kashmir statehood, security situation, Budget session and governance. This was the third meeting of Mr Abdullah with the Home Minister since taking over as the Chief Minister of Jammu and Kashmir. **Talking to media, Mr Obdullah spoke about the issues they discussed during the meeting.**

**(S/B ABDULLAH**
**https://x.com/nabilajamal_/status/1888939025408590288 )**

**<><>PALLAVI/2006 HRS**

**SANJIO EP-I**
**10.02.2025**
**MANDAVIYA-MOU**

The Ministry of Labour and Employment signed a Memorandum of Understanding (MoU) with a leading job portal to enhance international and domestic employment opportunities for job seekers registered on the National Career Service (NCS) portal. Speaking on the occasion, Union Labour and Employment Minister Dr Mansukh Mandaviya said that the MoU is expected to bring 1.25 lakhs international vacancies and over 10 lakhs of domestic vacancies to NCS each year. He also said that over 40 lakh employers have registered. The portal has facilitated the mobilization of more than 4.40 crore vacancies since its inception. Dr Mandaviya urged the youth to register on the platform and take full advantage of the numerous career opportunities available.

**<><><>SUMIT/1739**

**BAIG: KAMAL NP-II 10/02/2025**

**DELHI-OPEN TENNIS**

In the Delhi Open 2025 tennis tournament, India's Karan Singh was defeated by eighth seed Timofey Skatov of Kazakhstan, 6-4, 6-0, in the first round on Monday.

India’s top-ranked player in the tournament, Mukund Sasikumar, 394th in th World ranking, will face France’s Sascha Gueymard Wayenburg in the first round tomorrow.

World No. 400 Ramkumar Ramanathan will face Czechia’s Dalibor Svrcina, ranked 223rd, in the opening round tomorrow.

In doubles, India’s Niki Kaliyanda Poonacha, partnered with Zimbabwe’s Courtney John Lock, will take on Czech pair Dalibor Svrcina and Marek Gengel in the first round.

Indian duo Ramkumar Ramanathan and Karan Singh will face Japan's Shintaro Mochizuki and Kaito Uesugi in their first-round doubles match.

The Indian pair of Siddhant Banthia and Parikshit Somani will meet Britain's Jay Clarke and Denmark's Johannes Ingildsen in their opening-round doubles encounter.

This is the fifth edition of the ATP Challenger 75 tournament in Delhi.

**<><><>BAIG/IANS/NET/0232 HRS**

**SANJIO EP-I**

**10.02.2025**

**REV EVE PARIKSHA PE CHARCHA (with capsule)**

Prime Minister Narendra Modi today urged children to eat seasonal fruits and avoid junk and oily food. Mr Modi spoke extensively about nutrition and wellness during his interaction with students in the 8th edition of Pariksha Pe Charcha programme. He remarked that United Nations had declared 2023 as the 'International Year of Millets' and promoted it across the world on a proposal from India. The Prime Minister highlighted that millets were known as a superfood in India. He added that most things like crops, and fruits were linked to country's heritage. Mr Modi cited an example where every new crop or season was dedicated to God and festivals were celebrated across India.

**(S/B PM MODI)**

Mr Modi also stressed on the importance of sunlight for the human body. He encouraged the children to cultivate a daily habit of soaking in the morning sunlight for a few minutes. He also told them to take deep breaths standing under a tree right after the sunrise. On the topic of mastering pressure, the Prime Minister remarked that it is unfortunate that society has ingrained the idea that not scoring high marks in school exams like 10th or 12th ruins a person's life. Mr Modi encouraged children to only focus and concentrate on their studies which would help them overcome the pressure. On being asked by a student to share tips on effective leadership, Prime Minister said that outer appearance does not define a leader but a leader is one who leads by setting an example for others. He also said that leadership is not imposed, but accepted by those around.

**(S/B PM MODI)**

**Our correspondent has filed this report.**

**(CAPSULE - ENG - SUPARNA)**

***Prime Minister discussed a host of topics in his informal interaction with the students from across the country . He distributed sweets made of Til which is traditionally served during winters to keep the body warm. On the topic of balancing hobbies with studies, the Prime Minister stated that students are not robots and emphasized the importance of holistic development. He also highlighted the importance of developing the habit of writing. On being asked by a student about time management, Mr Modi highlighted the importance of time management and gave valuable suggestions to the students.***

**(S/B PM https://x.com/ANI/status/1888838021279252505 )**

***Speaking on the topic of coping with anxiety and depression while managing studies, Mr Modi said the issue of depression often starts with feeling disconnected from family and gradually withdrawing from social interactions. He emphasized the importance of expressing inner dilemmas openly to prevent them from escalating. Suparna Saikia, Akashvani News, Delhi.***

**<><>Suparna/2020 hrs**